ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 15-05-2026 సంపుటి : 1 సంచిక :324 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ఎన్నికల అనంతరం హింసపై విచారణ..
# నల్లకోటులో హైకోర్టుకు మమత

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నల్ల కోటు ధరించి.. కలకత్తా హైకోర్టుకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘర్షణలకు సంబంధించిన కేసుపై ఆమె స్వయంగా వాదనలు వినిపించనున్నారు. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత, న్యాయవాది అయిన కల్యాణ్ బందోపాధ్యాయ్ కుమారుడు శిర్షన్య ఈ పిటిషన్ దాఖలు చేశారు. మమత నల్ల కోటు ధరిస్తూ.. కోర్టుకు వస్తున్న దృశ్యాలను తృణమూల్ కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్టు చేసింది.



ఇంధన ఆదాకు ఢిల్లీ చర్యలు ఇలా..
- ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు వారానికి రెండు రోజులు ఇంటి నుంచి పనిచేయాలి. 50శాతం అధికారిక సమావేశాలు ఆన్‌లైన్‌లో నిర్వహించాలి.
- అధికారిక వాహనాల వినియోగాన్ని తగ్గించేలా..
- మంత్రిత్వ శాఖ అధికారులు ప్రతి సోమవారం
- మెట్రోలో ప్రయాణించి ఆఫీసులకు రావాలి.
- ఇందుకోసం ఉద్యోగుల ప్రయాణ భత్యం 10శాతం పెంపు.
- 40 దేశాల్లో పొదుపు మంత్రమే అధికారుల వాహనాలకు ఇచ్చే పెట్రోల్, డీజిల్ నెలవారీ కోటాలో 20శాతం తగ్గింపు.
- ఆరు నెలల వరకు ఢిల్లీ ప్రభుత్వం ఎలాంటి కొత్త వాహనాల కొనుగోలు చేపట్టొద్దు.

## మోదీ పిలుపు.. ఢిల్లీలో వారానికి
# 2 రోజులు వర్క్‌ఫ్రమ్ హోమ్



పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఇంధన పొదుపు పాటించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులకు వారానికి రెండు రోజుల వర్క్‌ఫ్రమ్ హోమ్ ప్రకటించింది. దీంతో పాటు ప్రభుత్వ విభాగాల్లో ఇంధన వినియోగాన్ని తగ్గించేలా 'నో వెహికల్ డే', ఆన్‌లైన్ సమావేశాల వంటి చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఢిల్లీ సీఎం రేఖా గుప్తా గురువారం మీడియా సమావేశంలో తెలిపారు.



## ప్రభుత్వ ఉద్యోగులకు
# వర్క్‌ఫ్రమ్ హోమ్

పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ నాలుగు గంటల పాటు జరిగిన కేబినెట్ సమావేశంలో పొదుపు చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. కొన్నాళ్ల పాటు మంత్రులంతా విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. వారానికో రోజు నో వెహికల్ డే పాటించాలని, మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ లేదా ఈవీ వెహికల్స్, సైకిల్స్ వాడాలని సూచించింది. జిల్లాల పర్యటనల్లోనూ కాస్ట్ కటింగ్ పాటించాలని, వీలైనంత వరకు మీటింగ్స్ వర్చువల్‌గా నిర్వహించుకోవాలని నిర్ణయించింది. ఆఫీసుకు వెళ్లాల్సిన అవసరం లేని ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్క్‌ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని సంచలన డెసిషన్ తీసుకుంది. విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల టెంపరేచర్ 24 నుంచి 27 మధ్య ఉంచాలని నిర్ణయించింది. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలోనూ ఖర్చులు తగ్గించుకోవాలని సూచించింది. ఎక్కువగా సోలార్ ఎనర్జీనే వినియోగించుకోవాలని, మంత్రుల నుంచి అధికారుల వరకూ వాహనాల సంఖ్యను, వినియోగాన్ని తగ్గించాలని కేబినెట్ నిర్ణయించింది.

### అధికారులపై చర్యలకు ఆదేశం

మంత్రివర్గ సమావేశానికి వివిధ శాఖల కార్యదర్శులు సకాలంలో రాకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంధన పొదుపుపై మొదటి అజెండాగా చర్చిద్దామని రెండు రోజుల ముందే చెప్పినా.. అధికారులు రాకపోవడంపై ముఖ్యమంత్రి.. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను 'సమాచారం సరిగా ఇవ్వలేదా' అని ప్రశ్నించారు. ఇచ్చినట్లు విజయానంద్ సమాధానమిచ్చారు. టైంకు రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు.



## ఉద్యోగులు, టీచర్లకు
# సీఎం గుడ్ న్యూస్

తమిళనాడులో కొత్తగా కొలువుదీరిన విజయ్ ప్రభుత్వం బల పరీక్షలో నెగ్గిన ఉత్సాహం కనపరుస్తోంది. నిన్న అసెంబ్లీలో నిర్వహించిన బలపరీక్షలో బంపర్ మెజారిటీ సాధించిన విజయ్ సర్కార్.. అదే జోరులో సంచలన ప్రకటనలు చేసింది. తాజాగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 2 శాతం డీఏ పెంచుతూ ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ మేరకు సీఎంవో ఇవాళ అధికారిక ఎక్స్ ఖాతాలో ప్రకటన చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 58 శాతంగా ఉన్న కరువు భత్యాన్ని 60 శాతానికి పెంచుతూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. పెరిగిన ఈ డీఏ జనవరి 1, 2026 నుంచి వర్తిస్తుందని అధికారిక ప్రకటనలో వెల్లడించారు. తాజా పెంపుతో రాష్ట్ర ఖజానాపై ఏడాదికి అదనంగా రూ.1,230 కోట్ల ఆర్థిక భారం పడనుంది.

# 'టెట్ రివ్యూ పిటిషన్ల' పై ముగిసిన వాదనలు

5 ఏళ్లకుపైగా సర్వీసు ఉన్న టీచర్లు రెండేళ్లలోపు టెట్ పాస్ కాకపోతే ఉద్యోగాలు వదిలిపెట్టాల్సిందేనని ఆ తీర్పులో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది.

## ప్రధాని పిలుపు.. చంద్రబాబు, పవన్, లోకేశ్ కాన్వాయ్‌లు సగానికి తగ్గింపు



## తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు



# వాహన శ్రేణి కుదించుకోవాలని మంత్రి లోకేశ్ నిర్ణయం

## ఒక్కో వాహనంలోనే వచ్చిన మంత్రులు

- రెండు వాహనాలకే పరిమితం:
నిబంధనల ప్రకారం ఉండాల్సిన వాహనాల సంఖ్యను తగ్గించి, కేవలం రెండు వాహనాలతోనే వెళ్లాలని లోకేశ్ నిర్ణయించారు.
- నిబంధనల కన్నా ప్రజా సౌకర్యమే ముఖ్యం:
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రతా ప్రోటోకాల్ ఉన్నప్పటికీ, ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నారు.
- ఆదర్శంగా నిలిచిన మంత్రులు:



# హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విస్తరణ

అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన తొలి సెంటర్ ఇదేనని, ఇక్కడ 600 మంది ఇంజినీర్లు పని చేస్తున్నట్లు వివరించారు.



ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను హైదరాబాద్‌లో మరింత విస్తరిస్తున్నట్లు ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) దారా ఖోస్రోషాహి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆయన ముందుకు వచ్చారు.



# మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో అధికార పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి. మునిగేపల్లి సర్పంచ్ గంగా స్రవంతి తన అనుచర వర్గంతో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

వార్తలు

15-05-2026

# వెల్వడం మెయిన్ సెంటర్ లో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

గాయత్రి వార్తలు

పెద్దిబోయిన శ్రీనివాస రావు,లోయ మంగయ్య జ్ఞాపకార్థం వెల్వడం మెయిన్ సెంటర్ చలివేంద్రము లో మజ్జిగ పంపిణీ ముఖ్య అతిథి గా పాల్గొని మజ్జిగ పంపిణీ గావించిన మైలవరం తహశీల్దార్ అబ్దుల్ ధరియా దాతలు పెద్దిబోయిన బుల్లియ్య కుటుంబసభ్యులు సాయి, రాజ, గిరీష్ మైలవరం మండలం వెల్వడం శ్రీమతి లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987-1992 సంవత్సరాలలో 6 నుండి 10 వతరగతివరకు చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద ఈ రోజు (ది 14-05-2026 గురువారం) పెద్దిబోయిన శ్రీనివాస రావు, లోయ మంగయ్య గార్ల జ్ఞాపకార్థం ఉదయం 10గంటల నుండి సుమారు 2000 మంది కి పైగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథి గా మైలవరం తహశీల్దార్ అబ్దుల్ ధరియా పాల్గొని మజ్జిగ పంపిణీ గావించి చలివేంద్రం నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సంఘాన్ని అలాగే ఈ రోజు మజ్జిగ పంపిణీకి సహకరిస్తున్న దాతలను అభినందించారు. ఈ కార్యక్రమములో పెద్దిబోయిన బుల్లియ్య, వెల్లంకి నాగేశ్వర రావు, గోపాలం మాస్టారు, మందపాటి జమలయ్య, పల్లబోతుల రామ కృష్ణ, దావులూరి గణేష్, వేముల సూరయ్య, ప్రత్తిపాటి ప్రభాకర్, ఐలూరి మురళి కృష్ణా రెడ్డి పాల్గొని మజ్జిగ పంపిణీ గావించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మజ్జిగ పంపిణీ చేయడానికి దాతలు ముందుకు వస్తే ప్రతి రోజు నిర్వహిస్తామని పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్



బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. మజ్జిగ పంపిణీ కి సహకరించినందుకు డాక్టర్ కృష్ణా రావుని గూడూరు నాగిరెడ్డి అభినందించారు. గ్రామస్తులు, టిప్పర్ లారీల వారు, ఆర్ టి సి బస్సు, ఆటోలలో ప్రయాణించేవారు మజ్జిగ తాగి దాహార్తి తీర్చుకొన్నారు.

14

# తృటిలో తప్పిన భారీ ప్రమాదం

**- 27 మంది ప్రయాణికులతో బస్సు బోల్తా**

గాయత్రి వార్తలు



తిరుపతి జిల్లా తడ మండలం పరిధిలోని జాతీయ రహదారి ఎన్ హెచ్-16పై గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. నాయుడుపేట నుంచి శ్రీసిటీ వైపు వెళ్తున్న టీవీఎస్/శ్రీసిటీ కంపెనీకి చెందిన బస్సు, తడలోని స్మార్ట్ సిటీ హోటల్ సమీపానికి చేరుకోగానే ప్రమాదానికి గురైంది. డ్రైవర్ ఒక్కసారిగా బస్సుపై నియంత్రణ కోల్పోవడంతో రహదారి పక్కనున్న కల్వర్టును బలంగా ఢీకొట్టి బస్సు బోల్తా పడింది.ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 27 మంది ఉద్యోగులు మరియు ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే ప్రయాణికులు భయాందోళనలకు గురై కేకలు వేయడంతో స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు స్థానిక యువకులు, ప్రయాణికులు కలిసి సహాయం చేశారు.ఈ ప్రమాదంలో ఐదుగురికి స్వల్ప గాయాలు కాగా, వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాయపడిన వారి పరిస్థితి ప్రమాదకరం కాదని వైద్యులు తెలిపారు. బస్సు బోల్తా పడిన ఘటనతో కొంతసేపు జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అనంతరం పోలీసులు, హైవే సిబ్బంది సహాయంతో బస్సును పక్కకు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడం లేదా అతివేగమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికుల కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. తరచూ రద్దీగా ఉండే ఎన్ హెచ్-16పై ఇలాంటి ప్రమాదాలు జరుగుతుండటంతో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# జగ్గంపేట నియోజకవర్గం లో బిజెపి బలోపేతమే లక్ష్యంగా ఇన్చార్జిల నియామకం.

గాయత్రి వార్తలు

జగ్గంపేట నియోజకవర్గంలో బీజేపీ మండల అధ్యక్షులను ప్రకటించింది. ఇందులో భాగంగా జగ్గంపేట మండలానికి బిజెపి సీనియర్ నాయకులు మట్ట మంగరాజును, గండేపల్లి మండలానికి సత్తి వెంకటరెడ్డిని, కిర్లంపూడి మండలానికి కోనావెంకట సురేష్ ను, గోకవరం మండలానికి కామినేని జయశ్రీ లను ఇన్చార్జులుగా నియమిస్తూ జిల్లా పార్టీ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు ఆయా మండలాలలో గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను నియమించి క్షేత్రస్థాయిలో



పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని గ్రామస్థాయిలో పార్టీ బలపడితేనే ఎన్నికలలో మంచి ఫలితాలు వస్తాయని గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని మట్ట మంగరాజు, సత్తి వెంకటరెడ్డి, కోనా వెంకట సురేష్, కామినేని జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా గోకవరం మండల బిజెపి అధ్యక్షులుఇనకోటి బాపన్న దొర, బిజెపి సీనియర్ నాయకులు బత్తుల వెంకన్న బాబు, ముక్క శ్రీను, కాకి మణికంఠ, అడపా దొరబాబు, ముప్పిడి నాగేశ్వరరావు, తామర్ల రాంబాబు, మామిడి అయ్యప్ప,ఉంగరాల ఆది విష్ణు, తదితరులు మాట్లాడుతూ ప్రియతమ నాయకులు మట్ట మంగరాజు నాయకత్వంలో జగ్గంపేట నియోజకవర్గం లో గోకవరం మండలంలో బిజెపి బలోపేతానికి సైనికుల్లాగా పని చేస్తామని తెలిపారు

# ఆకలితో అలమటిస్తున్న కుటుంబానికి స్నేహహస్తం అండ

గాయత్రి వార్తలు

కనిగిరిలో మానవత్వాన్ని చాటే హృదయాన్ని కదిలించే ఘటన చోటుచేసుకుంది. తల్లికి మతిస్థిమితం సరిగా లేక రోడ్ల వెంట



భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ నిరుపేద కుటుంబం తిండికీ ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు వెంటనే స్పందించి ఆ కుటుంబానికి చేయూత అందించారు.గురువారం ట్రస్ట్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు బియ్యం, చీరలు, కూరగాయలు, కిషోర బాలికలకు అవసరమైన పౌష్టికాహారం తదితర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పట్ల ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించాలని కోరారు. మన చుట్టూ ఇబ్బందుల్లో ఉన్నవారిని గుర్తించి చేతనైన సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.స్నేహహస్తం ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

# నేటి సమాజంలో విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు పై అవగాహన

గాయత్రి వార్తలు

మైలవరం శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థిని, విద్యార్థులకు కథల పుస్తకాలు చదివించడం కథల పుస్తకాలు చెప్పించడం జరిగినది తదుపరి మైలవరం లక్కిరెడ్డి,బాల్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ గ్రంథపాలకుడు డాక్టర్, టి. సాంబశివరావు విద్యార్థిని,



విద్యార్థులకు నేటి సమాజంలో విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు మరియు డిజిటల్ ఇండియా గురించి క్షుణ్ణంగా వివరించి విద్యార్థులచే చెప్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠకులు,విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రాల సొసైటీ పరిధిలో 700 బస్తాల ధాన్యం కొనుగోలు

**- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకి కృతజ్ఞతలు**

గాయత్రి వార్తలు

ఏపీ లైవ్ స్టాక్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్. మైలవరం వసంత వెంకట కృష్ణప్రసాదు కృషితో మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా



జరుగుతున్నాయి.చంద్రాల సొసైటీ పరిధిలోని కీర్తిరాయునిగూడెం గ్రామంలో 700 బస్తాల ధాన్యాన్ని మద్దతు ధరకు గురువారం కొనుగోలు చేసినట్లు ఏపీ లైవ్ స్టాక్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ తెలిపారు.ధాన్యం తరలింపునకు అవసరమైన గన్ని బ్యాగులు, లారీలను సమృద్ధిగా అందుబాటులో ఉంచి రైతులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నా క్యాంటీన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసిన పేద ప్రజలు

గాయత్రి వార్తలు



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇటీవల ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ను శుక్రవారం మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్, పూజ ఎం పి టి సి జల్లి కృష్ణ పరిశీలించినారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ కు రోజువస్తున్నావారికి ఆహార పదార్థాలు సరిపోతున్నాయా, క్వాలిటీ ఎలా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు. అన్నా క్యాంటీన్ కు వస్తున్న వారిలో ఎక్కువగా హాస్పటల్ కు వస్తున్నావారు, డైలీ వారి లేబర్ కూలీలు ఎక్కువగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అన్నా క్యాంటీన్ ఏర్పాటు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 16న ఆలయ భూముల వేలం పాటలు

గాయత్రి వార్తలు

తుమ్మకోట గ్రామ రామలింగేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూములకు ఈనెల 16న కొ త్త పాలువాయి శివాలయంలో కౌలు వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గాదే రామిరెడ్డి చెప్పారు.ఈ ఆలయానికి పాలువాయి జంక్షన్లో 12 ఎకరాల భూమి ఉందన్నారు. భూములను కౌలుకు పాట పాడాలనుకునే వారు ఎకరాకు రూ.5 వేలు డిపాజిట్ ముందుగా చెల్లించాలన్నారు.

# నేడు టి బి ఉచిత వైద్య శిబిరం.




గాయత్రి వార్తలు

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన “క్షయ నిర్మూలన భారత్ అభియాన్” కార్యక్రమంలో భాగంగా రెడ్డిగూడెం హైస్కూల్ ఆవరణలో ఈ నెల 15వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి ఉచిత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు వైద్య అధికారులు తెలిపారు.ఈ శిబిరంలో క్షయవ్యాధి పరీక్షలతో పాటు రక్తపోటు, మధుమేహం, హీమోగ్లోబిన్ తదితర సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడనున్నాయి. ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకొని అవసరమైన వైద్య సలహాలు పొందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.గ్రామ ప్రజలు, రైతులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విజ్ఞప్తి చేశారు.“ఆరోగ్యమే మహాభాగ్యం...ముందస్తు పరీక్షలే సంపూర్ణ రక్షణ.”

# లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం

- రైతులు, కార్యకర్తలతో ముఖాముఖికి వేదికలను పరిశీలించిన
- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు



. గాయత్రి వార్తలు
రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఈనెల 18, 19 తేదీల్లోలి జగ్గంపేట నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి.కీలక అంశాలు 1.రైతులతో ముఖాముఖి , గుర్రంపాలెం రోడ్‌లోని తోలిగంటి ప్రభాకర్ రెడ్డి పామాయిల్ తోటలో నిర్వహించే కార్యక్రమం కోసం స్థలాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూలి గురువారం పరిశీలించారు. జగ్గంపేట ఆయిల్ పామ్ డిప్యూటీ మేనేజర్, క్లస్టర్ ఆఫీసర్ తమ్మారావు తో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు.2. కార్యకర్తలతో ముఖాముఖి బాలాజీ టైల్స్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న మీసాల తాతారావు లేఔట్‌లో జగ్గంపేట నియోజకవర్గ కార్యకర్తలతో లోకేష్ నిర్వహించే సమావేశ స్థలాన్ని కూడా ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, "లోకేష్ పర్యటనకు ఎంపిక చేసిన ఈ రెండు ప్రదేశాలు అనువుగా ఉన్నాయి. ఇక్కడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తాం" అని తెలిపారు.పాల్గొన్న నాయకులు ఈ పరిశీలన కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ లిఅడపా భరత్, ఎస్ వి ఎస్ అప్పలరాజు, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరావు ,పాండ్రంగి రాంబాబు, దాపర్తి సీతారామయ్య, పీల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్ హరేందిర ప్రసాద్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు

గాయత్రి వార్తలు
కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ ఎమ్ ఎన్ హరేందిర ప్రసాద్ ను గురువారం ఇండియన్ మెడికల్ అస్సోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు



తెలిపారు.ఈ సందర్భంగా ఐ ఎమ్ ఏ కాకినాడ అధ్యక్షులు డాక్టర్ కాద వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎస్.సి.హెచ్.ఎస్. రామకృష్ణ కలెక్టర్ కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఐ ఎమ్ ఏ కాకినాడ గత అధ్యక్షులు డాక్టర్ మోకా పవన్ కుమార్ , డాక్టర్ కృష్ణవేణి , డాక్టర్ ప్రశోభ్ కుమార్ తదితర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలో ప్రజారోగ్య పరిరక్షణ, వైద్య సేవల అభివృద్ధి, అత్యవసర వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలు, పాఠశాల స్థాయి సి పి ఆర్ శిక్షణ, ఆరోగ్య శిబిరాలు వంటి అంశాలలో జిల్లా పరిపాలనకు ఐ ఎమ్ ఏ కాకినాడ సంపూర్ణ సహకారం అందిస్తుందని ప్రతినిధులు కలెక్టర్ కి హామీ ఇచ్చారు.కలెక్టర్ కూడా వైద్యుల సేవలను అభినందిస్తూ, ప్రజారోగ్య కార్యక్రమాలలో వైద్య వర్గాల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

## మండవల్లి మండల టిడిపి పార్టీ అధ్యక్షునిగా మరోమారు ఎన్నికైన

- నారగాని వీర వెంకట నాగేశ్వరరావు (కొండ) కి అభినందనల వెల్లువ



గాయత్రి వార్తలు
మండవల్లి మండల టిడిపి పార్టీ అధ్యక్షునిగా మరోమారు ఎన్నికైన నారగాని వీర వెంకట నాగేశ్వరరావు (కొండ) కి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం టిడిపి పార్టీ ప్రధాన కార్యాలయం నుండి టిడిపి పార్టీ మండల అధ్యక్షునిగా నారగాని వీర వెంకట నాగేశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండవల్లి మండల క్లస్టర్ 2 ఇన్చార్జి మరియు గన్నవరం నీటి సంఘం అధ్యక్షులు కూనపరెడ్డి వెంకట బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కొరకు శక్తి వంచన లేకుండా పనిచేసిన ప్రతి నాయకునికి సముచిత స్థానం కల్పిస్తుందని తెలుపుతూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యం

- అక్రమ షాపులకు మూడో నోటీస్ ఇచ్చి తక్షణమే తొలగించాలి
- రెండుసార్లు నోటీసులు ఇచ్చినా చర్యలు లేవని ఆటో కార్మికుల ఆందోళన
- పార్కింగ్ స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆటో కార్మికులు
- సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ డిమాండ్

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ఏలూరు జిల్లా కుకునూరు మెయిన్ సెంటర్‌లో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన అక్రమ షాపులకు పంచాయతీ అధికారులు వెంటనే మూడో నోటీస్ జారీ చేసి తక్షణమే తొలగింపు చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ డిమాండ్ చేశారు. ఇప్పటికే రెండుసార్లు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న అధికారులు ఇకనైనా స్పందించాలని కోరారు.ఇప్పటివరకు అక్రమ నిర్మాణాల తొలగింపులో ఎలాంటి పురోగతి లేకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయంలో గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, అక్రమంగా నిర్మించిన షాపులవల్ల రోడ్డు మూసుకుపోయి వాహనదారులు నానవస్థలు పడుతున్నారని, అంతేకాకుండా ఆ షాపులకు వినియోగదారులు,ప్రజలను తీసుకువచ్చే ఆటో కార్మికులకు పార్కింగ్ స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆటోలను నిలిపేందుకు సరైన స్థలం లేక రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సి వస్తోందని, దీంతో ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా ప్రయాణికులు కూడా ఇబ్బందులు పడుతున్నారని,ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం ఆటో కార్మికులు పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సంబంధిత శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రెండుసార్లు నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా అక్రమ షాపులను తొలగించకపోవడం వెనుక కారణాలేమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూడో నోటీస్ ఇచ్చి అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని, ప్రభుత్వ స్థలాన్ని ఆటో కార్మికుల పార్కింగ్ కోసం వినియోగించాలన్నారు. సమస్యను



వెంటనే పరిష్కరించకపోతే ఆటో కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని సాయికిరణ్ హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో వేగవంతంగా కొనుగోళ్లు.

- రైతులు అపోహలు,తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు.
- పిఎసిఎస్ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి.



గాయత్రి వార్తలు
ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా కొనసాగుతున్నాయని పిఎసిఎస్ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్యాగులు సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సారథ్యంలో, జిల్లా పార్టీ అధ్యక్షులు గద్దె అనూరాధ సహకారంతో జిల్లా డీఎంతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన డీఎం గారు రెడ్డిగూడెం మండలానికి అవసరమైన గన్ని బ్యాగులు, లారీలను సమృద్ధిగా అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.ఇప్పటివరకు రెడ్డిగూడెం పిఎసిఎస్ ఆధ్వర్యంలో మొత్తం 21 వేల బస్తాల ధాన్యం కొనుగోలు జరిగిందని, 314 మంది రైతుల ధాన్యం కాటాలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈరోజు కూడా ధాన్యం కాటాల కోసం అవసరమైన గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయని, రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు.అదేవిధంగా ధాన్యం రవాణా విషయంలో ప్రస్తుతం లారీలు కొంత మేర అందుబాటులో లేకపోయినా, వచ్చే రెండు రోజులలో అదనపు లారీలను ఏర్పాటు చేసి రవాణా ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.కొంతమంది కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తూ రైతుల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఉయ్యూరు సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా ఎవరైనా రైతులకు ఇబ్బందులు ఎదురైతే సంబంధిత రైతుల పేర్లను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. అలాంటి రైతులు తమ దృష్టికి వస్తే నేరుగా తమ వద్దకు పంపించాలని, వారికి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రైతులు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారం మేరకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం కట్టుబడి పనిచేస్తోందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా కొనసాగుతోందని తెలిపారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా గండేపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి. అశోక్ కుమార్

గాయత్రి వార్తలు
వార్షిక తనిఖీలలో భాగంగా ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి. అశోక్ కుమార్ గురువారం గండేపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వారి వెంట జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, పెద్దాపురం డీఎస్పీ ఎబిజి తిలక్ ఉన్నారు. గండేపల్లి పోలీస్ సిబ్బంది ఐజి కి గౌరవ వందనం సమర్పించగా, అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలకు మహిళల భద్రత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలు, డ్రగ్స్ వద్దు బ్రో మొదలైన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. తదుపరి కేసు ఫైళ్లు, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, మిస్సింగ్ కేసుల దర్యాప్తు పురోగతి తదితర అంశాలను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. సి.సి.టి.ఎన్.ఎస్ డేటా ఎంట్రీలను పరిశీలించిన ఐజీ రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని



ఆదేశించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని సూచించారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేసి నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా పాత నేరస్తుల గుర్తింపును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ ఉపయోగాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈగల్ టీమ్‌తో సమన్వయం చేసుకుంటూ గంజాయి మాఫియాను, అక్రమ సారాయిను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పోలీస్ లాగిన్స్ వినియోగంలో మరింత ముందుండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి సమస్యలను ఓపికగా విని త్వరిత పరిష్కారం చూపడం ద్వారా 'ఫ్రెండ్లీ పోలీసింగ్' పై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని తెలిపారు. అలాగే స్టేషన్ ఆవరణలోని రిసెప్షన్ కౌంటర్, లాకప్ రూమ్, సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలు, పారిశుద్ధ్యం మరియు భద్రతా ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేసి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. స్టేషన్ సిబ్బందికి స్వయంగా ఐజి , ఎస్పీ కొత్త హెల్మెట్లు అందజేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జగ్గంపేట సిఐ బి. తిరుపతిరావు, గండేపల్లి ఎస్సై యు.వి. శివనాగబాబు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీను వైట్లతో శర్వానంద్ మూవీ



టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' కుటుంబ ప్రేక్షకులను అలరించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇటీవల విడుదలైన మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన 'బైకర్' కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. ఈ విజయాల ఊపుతో శర్వానంద్ ఇప్పుడు వరుసగా విభిన్న కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న 'భోగి' చిత్రంలో శర్వానంద్ నటిస్తున్నారు. 1960ల నాటి నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, ఇప్పుడు శర్వానంద్ తన తదుపరి చిత్రాన్ని హాస్య కథా చిత్రాల దర్శకుడు శ్రీను వైట్లతో చేయడానికి సిద్ధమైనట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో శ్రీను వైట్ల మార్క్ కామెడీకి తోడు 'కాలయానం' అనే వైవిధ్యమైన అంశాన్ని జోడిస్తున్నట్లు సమాచారం. హాస్యంతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలు కలిస్తే ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతి కలుగుతుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని సమాచారం. ఇప్పుడు ఈ చిత్రాన్ని నిర్మాత అనిల్ సుంకర తన నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. 'నారీ నారీ నడుమ మురారి' తర్వాత శర్వానంద్-అనిల్ సుంకర కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు నెలకొన్నాయి.జులై 2026 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని, వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇక హీరోయిన్ ఎంపిక విషయంలో కూడా ఆసక్తికర చర్చ సాగుతోంది. తొలుత పూజా హెగ్డే, మమితా బైజు పేర్లు వినిపించినా, తాజా సమాచారం ప్రకారం మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని హీరోయిన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయి, శర్వానంద్ సరసన నటించేందుకు అంగీకరించినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.ఒకవేళ ఇదే నిజమైతే శర్వానంద్-మానస జోడీ వెండితెరపై కొత్త ఫీల్‌ను తీసుకురావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కథా పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే చిత్రబృందంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.

# భర్తతో విడిపోతున్నట్టు రూమర్లు.. స్పందించిన నటి మౌనీరాయ్

తన భర్త సూరజ్ నంబియార్‌తో విడిపోతున్నట్టుగా వచ్చిన రూమర్లపై నటి మౌనీరాయ్ స్పందించారు. అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. మౌనీరాయ్, సూరజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో కావడంతో విడిపోతున్నారన్న ప్రచారం జరగ్గా నటి రియాక్ట్ అయ్యారు.సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీరాయ్ కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు, సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా అందుబాటులో లేకపోవడం గమనార్హం. అకౌంట్‌ను డిలీట్ చేసినట్టు సమాచారం. 2022 జనవరిలో సూరజ్ నంబియార్- మౌనీరాయ్ వివాహం జరిగింది. 'నాగిని' సీరియల్‌తో ఆకట్టుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'బ్రహ్మాస్త్ర' తదితర సినిమాల్లో నటించారు. 'కేజీయఫ్ చాప్టర్ 1' (కన్నడ), 'వేదా' (హిందీ) తదితర చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌తో అలరించారు.



# రెజ్లింగ్ నేపథ్యంలో పెద్ది మూవీ
## దంగల్‌తో పోల్చకుండా జాగ్రత్తలు





ప్రస్తుతం రామ్ చరణ్ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా 'పెద్ది' ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా ఓ ఇంటర్వ్యూలో మేకింగ్ విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా కూడా కుస్తీ (రెజ్లింగ్) నేపథ్యంలో సాగుతుంది. దీంతో ఇది బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'దంగల్'ను గుర్తుచేయకుండా ఉండటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు 'దంగల్' సినిమా అస్సలు గుర్తుకు రాకూడదనేది మా టీం ముందున్న అతిపెద్ద సవాలు. అందుకే సెట్ వర్క్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఎక్కడా దంగల్‌ను పోలిన సెట్‌లు వేయలేదు. అలా ఉండకూడదనేదే ప్రధాన ఉద్దేశంగా పని చేశాం. ప్రేక్షకులు ఇదివరకే ఇలాంటి సెట్స్ చూశామనే భావన కలగకుండా ఉండటానికి మేము ఎన్నో ప్రయోగాలు చేశాం. 'పెద్ది'లో కొన్ని కొత్త ఆలోచనలు కూడా చేశాం' అని అవినాశ్ కొల్లా చెప్పారు. తన కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ స్క్రిప్ట్ అని, ఇలాంటి గొప్ప చిత్రానికి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపారు. కథలోని ఎమోషన్‌ను ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చేయడంలో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాను రూ.300 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నారు. మే 18న దీని ట్రైలర్ విడుదల కానుంది. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, దివ్యేందు, జగపతిబాబు, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెరవనున్నట్లు సమాచారం.

# బన్నీతో మరోమారు జతకట్టనున్న పూజా

బుట్టబొమ్మ పూజా హెగ్డే కు అదృష్టం పట్టిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పూజా వరుసగా అరడజను సినిమాలు డిజాస్టర్ అందుకున్నాయి. ఈ లెక్కన పూజా హెగ్డే పేరు కూడా ఎక్కడా వినిపించ కూడదు. కానీ, అదేంటో ఈ చిన్నది వరుస ఫ్లాపులను అందుకున్నా అవకాశాలు మాత్రం కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. ప్రస్తుతం పూజా చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమె నటించిన జననాయగన్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఇది కాకుండా హిందీలో వరుణ్ ధావన్ సరసన తేరా హో జాన్ సినిమాలో పూజా నటిస్తోంది. ఇందులో అమ్మడి అందాల ఆరబోత చూసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇక ఇప్పుడు పూజా మరో లక్కీ ఛాన్స్ ని పట్టేసిందని సమాచారం. అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ నటిస్తోన్న రాకా శరవేగంగా షూటింగ్ జరుపుకొంటుంది. దీని తరువాత బన్నీ, మరో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ లో ఒక సినిమా చేయనున్న విషయం తెల్సిందే. ఈ చిత్రంలో బన్నీకి జోడిగా పూజా హెగ్డే పేరును అనుకుంటున్నారట. ఇప్పటికే బన్నీతో దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో లాంటి సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఈ జంట రొమాన్స్ చేయనున్నారు. త్వరలోనే లోకేష్ .. పూజాను అధికారికంగా సినిమాలోకి ఆహ్వానించనున్నాడట. అయితే పూజా అదృష్టం బానే ఉన్నా.. మార్కెట్ పరంగా బన్నీకి రిస్క్ అని కొందరు చెప్పుకొస్తున్నారు.



# కన్నడసీమలో తీవ్ర విషాదం
## గుండెపోటుతో నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ మృతి



కన్నడ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ (47) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దిలీప్ రాజ్ మృతితో శాండల్‌వుడ్ దిగ్భ్రాంతికి గురైంది. ఈ వార్త తెలుసుకున్న 'కాంతార' నటుడు రిషబ్ శెట్టి సోషల్ మీడియా వేదికగా దిలీప్ రాజ్‌కు నివాళులు అర్పించారు. 'ఒక మంచి నటుడు, దర్శకుడు, నిర్మాత.. అన్నింటికీ మించి ఒక అద్భుతమైన మనిషి. మనం కలిసిన సందర్భాలు తక్కువైనా, మీ వ్యక్తిత్వం నా గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ రిషబ్ శెట్టి ఎమోషనల్ పోస్ట్ చేశారు.దిలీప్ రాజ్ కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కూడా కన్నడ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పునీత్ రాజ్‌కుమార్ నటించిన 'మిలనా' చిత్రంలో ఆయన పోషించిన ప్రతినాయకుడి పాత్ర ఆయన కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచింది. 'యు-టర్న్', 'బాయ్‌ఫ్రెండ్' వంటి పలు విజయవంతమైన సినిమాలతో పాటు 'హిట్లర్ కళ్యాణ' వంటి పాపులర్ సీరియల్స్‌లోనూ ఆయన నటించారు. ఆయన మృతి పట్ల కన్నడ సినీ ప్రముఖులు మరియు అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# కేన్స్‌లో అలియా కామెంట్స్.. నెట్టింట విమర్శలు



బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ ప్రస్తుతం ఫ్రాన్స్‌లో జరుగుతోన్న 79వ కేన్స్ ఫెస్టివల్‌లో సందడి చేస్తున్నారు. ఈ వేదికగా భారతీయ చిత్ర పరిశ్రమలో పురుషాధిక్యత గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాశంగా మారాయి. భారతీయ బాక్సాఫీస్ వద్ద కేవలం పురుష ఆడియన్స్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని సినిమాలు తీయడాన్ని ప్రశ్నించారు."ప్రపంచవ్యాప్తంగా 'బార్బీ' లాంటి మహిళా ప్రధాన చిత్రాలు భారీ విజయాన్ని సాధిస్తున్నాయి. కానీ, భారత్‌లో మాత్రం ఎప్పుడూ హీరో ప్రాధాన్యం కలిగిన చిత్రాలే ఎక్కువగా తీస్తున్నారు. 75 శాతం సినిమాలు మాస్ ఆడియన్స్‌ను దృష్టిలోపెట్టుకుని రూపొందిస్తున్నారు. మరి మహిళా ప్రేక్షకుల సంగతేంటి? వారికి కావాల్సిన సినిమాలు ఎవరు తీస్తారు?. నేను హీరో ప్రధానంగా సాగే యాక్షన్ సినిమాలు తీయొద్దని చెప్పడం లేదు.. కానీ సినిమాలు ఒక వర్గం కోసం మాత్రమే కాదని.. అందరి కోసం రూపొందించాల్సిన అవసరం ఉందని చెబుతున్నా. సినిమాల్లో ప్రధాన పాత్రలో ఎవరు నటిస్తున్నారనేది ప్రేక్షకులు చూడరు. వాళ్లు కథను మాత్రమే చూస్తారు" అని అలియా స్పష్టం చేశారు.

ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా.. నెటిజన్‌లు అలియాను విమర్శిస్తున్నారు. గతంలో తన భర్త నటించిన 'యానిమల్' హింసాత్మకంగా ఉందని కామెంట్స్ వచ్చినప్పుడు అలియా ఆ చిత్రాన్ని సమర్థించడాన్ని గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు కేన్స్‌లో ఇలా మాట్లాడటం ఎందుకంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు 'ధురంధర్' చిత్రంపై ఆమె ఇప్పటికీ మౌనం వహించడాన్ని కూడా తప్పు పడుతున్నారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.